# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 20.08.2018.

## రాత్రి సమయంలో ఫొటో స్టూడియోలను టార్గెట్ చేసుకుని కెమెరాలను దొంగిలించిన పాత నేరస్థుడు అరెస్ట్

***అతని వద్ద నుండి రెండు కేసులలో రూ.1 లక్ష విలువైన రెండు కెమెరాలు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు పాత నేరస్థుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.20.08.2018న సిసిఎస్ పోలీసులు అందిన సమాచారం మేరకు విజయవాడ, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి, డాబాకొట్ల సెంటర్ సమీపంలో అనుమానంగా తచ్చాడుతున్న పాత నేరస్థుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలలో-1, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మరియు గుంటూరు జిల్లాలోని గుంటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, తుళ్ళూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, మంగళగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం-8 నేరాలను స్టూడియో షాపుల షట్టరు తాళాలను పగలగొట్టి నేరం చేసినట్లు వెల్లడి కావడంతో అరెస్టు చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.1 లక్ష విలువ చేసే రెండు **నికాన్(డి)-90 కెమెరాలను** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, దేవీనగర్‌కు చెందిన 25 సంవత్సరాల పాత నేరస్థుడు చెడు వ్యసనాలకు చెడు తిరుగుళ్ళకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో చిన్న చిన్న నేరాలు చేసి జైలుకు వెల్లడం జరిగింది. జైలు నుండి బయటకు వచ్చిన తరువాత తన పాత నేరప్రవృత్తిని మానక ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.05.07.2018వ తేది రాత్రి సమయంలో గుంటుపల్లి బస్టాండ్ వెనుక ఉన్నటువంటి దుర్గా స్టూడియోను మరియు ది.01.08.2018వ తేది పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పటమట లంకలోని తిరుమలా ఫొటో స్టూడియో షట్టరు తాళాలను పగలగొట్టి రెండు**నికాన్(డి)-90 కెమెరాలను దొంగిలించడం జరిగింది.**

**పై నేరాలతో పాటు గుంటూరు జిల్లాలో** గుంటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, తుళ్ళూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, మంగళగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, చిలకలూరిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, షట్టరు తాళాలు పగలగొట్టి కెమోరాలను దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్న, పటమట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్థుల కదలికల పై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.20.08.18న విజయవాడ, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి, డాబాకొట్ల సెంటర్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పాత నేరస్థుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.1 లక్ష విలువ చేసే రెండు **నికాన్(డి)-90 కెమెరాలను** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--